క్లుప్తంగా

శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలి..


మురళీ, సీఐ, కొత్తగూడెం త్రీటౌన్

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెంలో వినాయక విగ్రహాలతో వెళ్లేవారు తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర జరుపుకోవాలని కొత్తగూడెం త్రీటౌన్ సీఐ మురళీ అన్నారు. బుధవారం కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవ కమిటీలకు సలహాలు, సూచనలు చేశారు. మాట్లాడుతూ.. నిమజ్జనం కొరకు వినాయక విగ్రహాలను వీలైనంత త్వరగా బయలుదేరి పోలీసులకు సహకరించాలని కోరారు. శోభాయాత్ర వాహనాలు రోడ్డుకు ఒక వైపే వెళ్లాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలపరాదని తెలిపారు. డీజేలకు అనుమతులు లేవు. సౌండ్ బాక్స్‌లను మాత్రమే ఉపయోగించాలన్నారు. మండపాల నుంచి వినాయకుడి విగ్రహాలను సింగరేణి ప్రకాశం స్టేడియానికి తరలించి సూపర్‌బజార్ మీదుగా భద్రాచలం తరలించేందుకు సాయంకాలం 4.30 గంటలకు వాహనాలు చేరుకోవాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గణేష్ ఉత్సవ కమిటీలకు సహకరించండి


మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

సింగరేణి(కొత్తగూడెం): గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సాహంగా నిర్వహిస్తూ శ్రమిస్తున్న ఉత్సవ కమిటీలకు అన్నివర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రామా టాకీస్ ఏరియా, ఏ పవర్‌బస్తీ, రామవరం, బూడిదగడ్డ, కూలీలైన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవ మండపాలను ఆయన సందర్శించారు. నాయకులతో కలిసి మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్కే సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, జడల ప్రకాశ్, రమేష్, అగర్‌వాల్, నాగయ్య, బాబోజు రవి పాల్గొన్నారు.

సోలార్ పవర్ ప్లాంట్ తనిఖీ



జేసురత్నంను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సోలార్ పవర్ ప్లాంట్‌ను బుధవారం సింగరేణి ఉన్నతాధికారులు జీఎం వర్క్ షాప్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఎఫ్.జేసురత్నం, ఏజీఎం శేషుకుమార్ తనిఖీ చేశారు. రక్షణతో పని చేయాలని, తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్‌వీ నరసింహ రావు, వర్క్‌షాప్ ఇన్‌చార్జ్ విజయ శేఖర్‌బాబు, డీవైఎస్ఈ పవన్, వీరా నాయక్ తదితరులు ఉన్నారు. తొలిసారి ఇల్లెందు వచ్చిన సందర్భంగా ఉద్యోగులు ఆయనను సత్కరించారు.

నేటి నుంచి కార్మికుల సమ్మె


సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

టేకులపల్లి: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 28 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ (సీఐటీయూ)వంట కార్మిక నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించామని, పిల్లలకు ఇంటి నుంచి భోజనం తెచ్చుకునే ఏర్పాట్లు చేసుకోవాలని టేకులపల్లి మండల విద్యా శాఖ కార్యాలయంలో సిబ్బందికి సమ్మె నోటీసులు అందించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు, ఈసం రాణి, లక్ష్మి, జయమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



ఓం అగ్రగణ్యాయ నమః

గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు మండపాల్లో కొలువుదీరిన గణనాథుడికి బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యే పూజలు చేశారు. పలుచోట్ల నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. కళాబృందాలు, డప్పువాయిద్యాలతో ఘనంగా విగ్రహాలను స్థానిక చెరువులు, కుంటలు, భద్రాచలం వద్ద గోదావరి నదికి తరలించారు. అంతకు ముందు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


పాల్వంచరూరల్: గణనాథుడికి వీడ్కోలు పలుకుతున్న ఉత్సవ కమిటీ సభ్యులు


పాల్వంచరూరల్: యానంబైల్ గ్రామంలో నిమజ్జనానికి తరలింపు


జూలూరుపాడు: కాకర్లలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


పాల్వంచ: నిమజ్జనం వద్ద ..


ఇల్లెందు: హోమంలో పాల్గొన్న జీఎం దంపతులు


చుంచుపల్లి: అన్నదానంలో పాల్గొన్న రంగాకిరణ్


ఇల్లెందు: స్టేషన్ బస్తీలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కోరం కనకయ్య, డీవీ


జూలూరుపాడు న్యూకాలనీలో అన్నదానం


పాల్వంచ: ఊరేగింపులో కళాబృందాలు

మళ్లీ గెలిస్తే మరింత అభివృద్ధి


రైతు మార్కెట్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెంటౌన్: కేసీఆర్, కేటీఆర్ అండదండలతోనే ప్రజాసేవ చేస్తూ తన జీవితం ప్రజా సేవకు అంకితం చేశానని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలో సూపర్‌బజార్ మార్కెట్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు సందర్శించారు. మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను, కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణంతో నా కృషి ఫలించిందన్నారు. ఎవరు ప్రజల కోసం శ్రమిస్తారో వారిని నమ్మాలని.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. 2018లో తను ఎమ్మెల్యే కాకపోయి ఉంటే ఇక్కడి రైతు మార్కెట్, కూరగాయల మార్కెట్ వచ్చేవి కావన్నారు. నేను 18 సంవత్సరాలు సర్పంచ్‌గా, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నానంటే ప్రజల ఆదరాభిమానాలేనన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్నామని, కొత్తగూడెం తన జన్మభూమి అని.. ప్రజల దీవేనలతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కంచర్ల చంద్రశేఖర్‌రావు, సీతాలక్ష్మి, భూక్యా రాంబాబు, రావి మమత, కోలాపూరి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు.

పాఠశాలలే ఆధునిక దేవాలయాలు..

కొత్తగూడెంటౌన్: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. 35 వార్డులో సూర్యా ప్యాలెస్ ఎదురుగా ఉన్న స్థలంలో రూ.రెండు కోట్లతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సఖీ బిల్డింగ్ కాంపౌండ్ వాల్‌ను ప్రారంభించారు. కూలీలైన్‌లోని ప్రభుత్వ పాఠశాలకు రూ.15 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలే అధునిక దేవాలయాలని, పేద విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలను కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు.

దసరా ఉత్సవాలకు అనుమతించండి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డీవీ

ఇల్లెందు: మైసూర్ ఉత్సవాలను పోలిన తరహాలో ఇల్లెందులో ఏటా దసరా ఉత్సవాలు జరుగుతుంటాయని, అంతటి ప్రాచుర్యం గల దసరా ఉత్సవాలను ఇల్లెందు ఫారెస్టు గ్రౌండ్ అనుకూలంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫారెస్టు గ్రౌండ్‌లో జరుపుకునేలా అనుమతించాలని మంత్రి కేటీఆర్, కలెక్టర్ ప్రియాంక, ఎమ్మెల్యే హరిప్రియ, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. గతంలో ఫారెస్ట్ గ్రౌండ్‌ను మున్సిపాల్టీకి అప్పగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ నవీన్ మాట్లాడుతూ.. ఇల్లెందులపాడు మంచినీటి చెరువులో గణేష్ నిమజ్జనం నిషేధించినందున ఎవరైనా చెరువులోకి వెళితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారా రవి, కటకం పద్మావతి, సయ్యద్ అజమ్, అంకెపాక నవీన్, కుమ్మరి రవీందర్, మొగిలి ఈశ్వర్ పాల్గొన్నారు.

శిలాఫలకాలతోనే సరిపెడుతున్నారు..


మాట్లాడుతున్న పోచారం తండా గ్రామస్తులు

ఇల్లెందురూరల్: బంజారా బిడ్డగా ఆదరించి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించామని, నాటి నుంచి అభివృద్ధి కోరితే మభ్యపెడుతూ వచ్చిన ఎమ్మెల్యే హరిప్రియ నేడు కూడా శిలాఫకలాలతో అభివృద్ధి అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని పోచారం తండా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో తమ గ్రామంలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయలేదని, నేడు నిధులు మంజూరయ్యాయంటూ శిలాఫలకాలు ఏర్పాటు చేశారే తప్ప, పనులు చేసింది లేదని ఆరోపించారు. మంజూరయ్యే పనులన్నింటికీ నాడు హరిప్రియ గెలుపు కోసం పనిచేసిన తమను కాదని వేరే వారికి అప్పగిస్తూ తమను మోసం చేశారని వాపోయారు. ఐదేళ్లలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇంటిని కూడా తమ గ్రామానికి మంజూరు చేయలేదన్నారు. కనీసం కష్టాల్లో ఉన్న బంజారా ప్రజలను ఆదుకునే ప్రయత్నం కూడా చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. తమను అవమానించిన ఫలితంగా వచ్చే ఎన్నికల్లో ఆమె ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో వాంకుడోత్ శ్రీనివాస్, సతీష్, బాబురాం, రాందాస్, రాము, వాంకుడోత్ దేవ్లా, తాన్లీ, టాంకూ, బుజ్జి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

మాకు అన్యాయం చేయొద్దు..


ఆందోళన వ్యక్తం చేస్తున్న భూపేష్‌నగర్ ప్రజలు

ఇల్లెందురూరల్: సింగరేణి జేకే ఓసీ పేరుతో విజయలక్ష్మీనగర్, తిలక్‌నగర్ ప్రాంతాలలో కొన్ని ఇళ్లను నిర్వాసితులుగా గుర్తించి తమ ప్రాంతాన్ని వదిలేసి తమ జీవితాలను అంధకారంలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని విజయలక్ష్మీనగర్ గ్రామపంచాయతీ భూపేష్‌నగర్ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం సింగరేణి జీఎం జాన్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. సింగరేణి చేపడుతున్న జేకే ఓసీ భూపేష్‌నగర్‌కు కేవలం 50 మీటర్ల దూరంలో ఉందని చెప్పారు. గతంలో 24 ఇంక్లైన్ భూగర్భ గని మూతపడిన నాటి నుంచి ఈ ప్రాంతాన్ని విస్మరించారని వాపోయారు. సింగరేణి నేడు ఓసీ పేరుతో మరోసారి వచ్చి సౌకర్యాలు మెరుగుపరుస్తామని కల్లబొల్లి మాటలతో ఓసీకి సహకరించాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే పలుమార్లు ఈ ప్రాంతంలో భూమి కుంగిపోవడం, భూగర్భం నుంచి విషవాయువులు వెలువడటం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఇటువంటి పరిస్థితిలో ఓసీ ఏర్పాటు వల్ల ఎదరయ్యే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సింగరేణి సంస్థలో పనిచేసిన కార్మిక కుటుంబాలే నివాసం ఉంటున్న ఈ ప్రాంతాన్ని నిర్వాసిత ప్రాంతంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఓసీ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చందావత్ రమేష్‌బాబు, విజయ్, వంశీ, రమేష్, శ్రీను, రాందాస్, సురేష్, నాని, రాము, సాంబయ్య, నర్సయ్య, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పెద్దమ్మతల్లి ఆలయంలో చండీహోమం

పాల్వంచరూరల్: మండల పరిధి కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువైఉన్న శ్రీకనకదుర్గ (పెద్దమ్మతల్లి) ఆలయంలో ఈనెల 29న పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం చండీహోమం నిర్వహించనున్నట్లు ఈఓ ఎస్.రజనీకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోమంలో పాల్గొనదలిచిన భక్తులు రూ.2,516 చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. హోమంలో సంప్రదాయ దుస్తులు ధరించాలని, పూర్తి వివరాలకు 9866923261, 6303408458 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎంపీ కవితను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): 2022–23లో సింగరేణి లాభాల్లో కార్మికులకు 32శాతం ప్రకటించేలా ఇప్పించటానికి కృషి చేసిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను బుధవారం ఆ యూనియన్ జనరల్ సెక్రటరీ మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్య హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్, 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, కోనేరు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందాలను అమలు చేయాలి


డీవైసీఎమ్మెస్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం డీవైసీఎమ్మెస్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ.. గత సంవత్సరం సమ్మె కాలంలో యాజమాన్యం, కార్మిక సంఘాలతో జరిగిన ఒప్పందాలను అమలు చేయాలని, జీఓ నంబర్ 22 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, నర్సరీ కార్మికులను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, ప్రతినెల 7వ తేదీలోపు కార్మికులందరికీ వేతనాలు చెల్లించాలని, కార్మికులు చేసే పనిని బట్టి స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని తదితర ఒప్పందంలోని అంశాలను వెంటనే అమలు చేయాలన్నారు. లేదంటే సమ్మె జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. స్పందించిన డీవైసీఎమ్మెస్ యాజమాన్యంకు లేఖ రాస్తామన్నారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, అక్బర్ అలీ, అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వందరోజుల్లో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు


మాట్లాడుతున్న అమర్ జహీ

జూలూరుపాడు: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఆరు గ్యారంటీ స్కీమ్‌లు అమలు చేయనున్నట్లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ అమర్ జహీ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మాళోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో భేతాళపాడు గ్రామ పంచాయతీలో గడపగడపకు కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో వాంకుడోత్ కిషన్ నాయక్, గుగులోత్ ప్రియాంక, కొమ్మినేని రాంబాబు, గుగులోత్ రాంబాబు, భూక్యా అనిల్, బానోత్ వెంకటేష్, గుగులోత్ బాసి తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణాలకు స్థలం కేటాయించండి

పాల్వంచరూరల్: ఐదు గ్రామపంచాయతీలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఎంపీఓ నారాయణ, పాండురంగాపురం తండా సర్పంచ్ జగదీష్‌కుమార్ తహసీల్దార్ నాగరాజును కోరారు. ఈ సందర్భంగా బుధవారం తహసీల్దార్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలకుగాను 25 పంచాయతీల భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం గతేడాది నిధులు మంజూరు చేసింది. పాండురంగాపురం తండా, ఇల్లెందులపాడు తండా, నాగారంకాలనీ, కారెగట్టు, కిన్నెరసాని పంచాయతీ ఈ ఐదు గ్రామపంచాయతీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ రెండురోజుల్లో ఆయా పంచాయతీలను సందర్శించి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సర్వేయర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి


గణేష్ మండపంలో కామేష్

నవభారత్: కొత్తగూడెం ప్రజలకు కిన్నెరసాని నుంచి సరఫరా అయ్యే తాగునీరు స్వచ్ఛంగా ఉండాలని ఈ విషయంపై మూడు నెలల నుంచి పోరాటం చేస్తున్నా ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సంబంధిత అధికారులపై మండిపడ్డారు. బుధవారం స్థానిక మధుర బస్తీ వినయ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయకుడికి కిన్నెరసాని నుంచి వచ్చిన నీటిని చూపించి మొరపెట్టుకున్నాడు. కిన్నెరసాని మంచినీటి విషయంపై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినా, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కిన్నెరసాని మంచినీటి సమస్యపై ఎన్ని పోరాటాలు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజల తాగు నీటి ఇబ్బందులను విఘ్నేశ్వరుడైనా ఆలకించి సమస్యను పరిష్కరించేలా అధికారులకు వరం ఇవ్వాలని వేడుకున్నామన్నరు. ఇకనైనా సంబంధిత అధికారులు, జిల్లా అధికారులు ఈ సమస్యపై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా సలహాదారుడు గంధం మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు తదితరులు పాల్గొన్నారు

కొండా లక్ష్మణ్ జీవితం నేటితరానికి స్ఫూర్తి

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు బాపూజీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. పలువురు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ నిజాం వ్యతిరేక ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు. స్వాతంత్రోద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు ఆయన పోరాట పటిమను కొనియాడారు. తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయటానికి తన నివాస గృహాన్ని సైతం ఉద్యమ కేంద్రంగా మార్చారని కొనియాడారు. తెలంగాణ సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన బాపూజీ సేవలు మరువలేనివన్నారు. – సాక్షి నెట్‌వర్క్


కొత్తగూడెంరూరల్: 6వ బెటాలియన్‌లో..


ఇల్లెందు: గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న దిండిగల రాజేందర్


కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో...


చుంచుపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..


సుజాతనగర్: ఎంపీడీఓ కార్యాలయంలో...


పాల్వంచరూరల్: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శంకర్


ఇల్లెందురూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు


కొత్తగూడెంటౌన్: నివాళులర్పిస్తున్న ఎస్పీ వినీత్


పాల్వంచ: కేటీపీఎస్‌లో మాట్లాడుతున్న సీఈ ప్రభాకర్‌రావు


కొత్తగూడెంలోని పద్మశాలి సంఘం కార్యాలయంలో..